క్లుప్తంగా

చెత్త తొలగింపు



చెత్తను ట్రాక్టర్‌లో వేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

కోటపల్లి: మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరించడం లేదని, మరమ్మతుకు నోచు కోకపోవడంతో చెత్త పేరుకు పోతోంది. ఈ తీరును వివ రిస్తూ 'పంచాయతీకే పరిమితం..!' శీర్షికన ఈనెల 4న సాక్షిలో ప్రచు రితమైన కథనానికి శుక్రవారం అధికారులు స్పందించారు. పంచాయతీ ట్రాక్టర్‌కు మర మ్మతు చేయించి పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో సేకరించి ట్రాక్టర్‌లో తరలించారు. మండలకేంద్రంలో చెత్తను సేకరించేలా చేసిన 'సాక్షి'కి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అరవిందరావు

నస్పూర్: క్రీడలతో మానసికోల్లాసం కలుగు తుందని డీజీఎం(పర్సనల్) అరవిందరావు అన్నారు. శ్రీరాంపూర్‌లోని ప్రగతి స్టేడియంలో నిర్వహిస్తున్న వార్షిక క్రీడల్లో భాగంగా అథ్లెటిక్స్ పోటీలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ఉద్యో గుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్సనల్ మేనే జర్ రాజేశ్వర్‌రావు, క్రీడల గౌరవ కార్యదర్శి కె.సృజన్‌పాల్, అధికారులు సీహెచ్ అశోక్, నర్సయ్య, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రాట్యుటీ చెల్లించాలి

మందమర్రిరూరల్: సింగరేణిలో ఉద్యోగ విరమ ణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు కొత్త పిం ఛన్, గ్రాట్యుటీ చెల్లించాలని సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘాల నాయకులు రేణికుంట్ల కొమురయ్య, వాసాల శంకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావే శంలో వారు మాట్లాడారు. 2023- 24 ఆర్థిక సంవత్సరంలో దిగిపోయిన వారికి మస్టర్ల ప్రతిపాదికన లాభాల వాటా చెల్లించాలని, గ్రా ట్యుటీతో సంబంధం లేకుండా మిగులు క్వార్ట ర్‌లను వారికి కేటాయించాలన్నారు. నాయకు లు బొలిశెట్టి రాజం, జక్కం రాజం, నాయిని శంకర్, దాసరి ఎల్లారం, రాయనర్సు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలి

నస్పూర్: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) శ్రీరాంపూర్ డివిజన్ కార్యదర్శి గట్టు మహేందర్ డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఓసీ వద్ద ఆయన శుక్ర వారం నాయకులతో కలిసి పోరుబాటకు సం బంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమ స్యలు పరిష్కారం కోసం వచ్చేనెల 4న చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మికులు తరలిరావాలని కోరారు.

భూ వరాహ జయంతి ఉత్సవాలు



అభిషేకంలో పాల్గొన్న భక్తులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ ఎదురుగా గల గోవింద క్షేత్రంలో శుక్రవారం వరాహస్వామి జయంతి మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం 108 కలశములతో స్వామి వారికి పం చామృత అభిషేకాలు అనంతరం సామూహిక వరాహ అష్టోత్తర శతనామావళి కార్యక్రమా లను రామానుజ రామచంద్ర జీయర్ స్వామి, ప్రధాన అర్చకులు నరసింహస్వామి, ప్రమోద్ స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు దంపతులు, ఆలయ నిర్మాణ దాత బిల్లా రాజ్యలక్ష్మి-మల్ల య్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, విశ్వహిందూ పరిషత్ మానుకోట జిల్లా అధ్యక్షుడు మట్టపల్లి విజయ కుమార్ ఆచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

'ఎన్‌ఎల్‌ఎం'ను సద్వినియోగం చేసుకోండి

చెన్నూర్: చెన్నూర్ టీజీబీలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్‌ఎల్‌ఎం)పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల రీజనల్ మేనేజర్ మనోహర్‌రావు హాజరై మాట్లాడారు. పాడి సంపద అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఎన్ ఎల్‌ఎం ద్వారా రుణాలు అందిస్తామన్నారు. చీఫ్ మేనేజర్ సురేశ్, మేనేజర్లు రాజేశ్, ప్రసాద్, సంతోశ్, శ్రీవాత్సవ్ పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

- బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ
- పలుచోట్ల విగ్రహాలు పంపిణీ



బెల్లంపల్లి: మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తున్న ఆర్డీవో హరికృష్ణ

బెల్లంపల్లి: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని బెల్లంపల్లి ఆర్డీవో పి.హరికృష్ణ అన్నారు. పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద జన హిత సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం 501 మందికి ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రసాయనిక పదార్థాలతో తయారు చేసిన గణపతి విగ్రహాల వల్ల వాతావరణం, చెరువునీళ్లు కలుషిత మవుతుందన్నారు. మట్టితో తయారు చేసిన విగ్ర హాలను ప్రతిష్ఠించాలని సూచించారు. పర్యావర ణహితం కోసం మట్టి గణపతి విగ్రహాలను అందిం చిన జనహిత సేవా సమితి నిర్వాహకులను అభినం దించారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో దేవయ్య మాట్లా డుతూ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాల న్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకారం అందిం చాలని కోరారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడేపు సతీశ్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నస్పూర్: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని శ్రీరాంపూర్ ఏరియా ఇన్‌చార్జి జీఎం టి.శ్రీనివాస్ అన్నారు. జీఎం కార్యా లయంలో ఆయన శుక్రవారం మట్టి గణపతి విగ్ర హాలను పంపిణీ చేశారు. అంతకుముందు శ్రీరాం పూర్ ఏరియాలోని సేవా భవన్‌లో సేవా అధ్యక్షు రాలు రాధాకుమారి మట్టి గణపతి విగ్రహాలను పం పిణీ చేశారు. ఎస్‌ఓటూ జీఎం ఎస్.సత్యనారాయ ణ, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఏజెంట్లు గోపాల్ సింగ్, శ్రీధర్, అధికారులు అర విందరావు, రాజేశ్వర్‌రావు, హనుమాన్‌గౌడ్ పాల్గొన్నారు.



బెల్లంపల్లిరూరల్(తాండూర్): మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

బెల్లంపల్లిరూరల్(తాండూర్): మట్టి గణపతి విగ్ర హాలను పూజించాలని తాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి అన్నారు. తాండూర్ ఐబీ మండల కేం ద్రంలో అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ, అంజనీ పుత్ర ఎస్టేట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేశారు. అనం తరం రవీందర్‌రెడ్డి మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో వినాయక విగ్రహాన్ని అం దజేశారు. పంచాయతీరాజ్ ఏఈ విష్ణు కుమార్, అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అభినవ సంతోష్, కేజీబీవీ ప్రత్యేక అధికారి సుమన చైతన్య,



మట్టి గణపతి విగ్రహాలు అందజేస్తున్న జీఎం

ఉపాధ్యాయులు సుధారాణి, నాయకులు, నిర్వాహ కులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా భక్తులు ఏర్పాటు చేసిన మండపాల్లో మట్టి విగ్రహాలను నెలకొల్పాలని ఏరియా జీఎం దేవేందర్ అన్నారు. శుక్రవారం ఏరియాలోని సీఈఆర్ క్లబ్ ఆవరణలో మట్టి గణపతి విగ్రహ ప్రతిమలను పంపిణీ చేశారు. ఏరియా ఎస్వో టూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుం దర్, అధికారులు, యూనియన్ ప్రతినిధులు ఉన్నారు.

సమాజంలో గురువుల పాత్ర కీలకం



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న పోచయ్య, నరేందర్‌రెడ్డి

నస్పూర్: సమాజంలో గురువుల పాత్ర కీలకమని ఎంఈవో పోచయ్య అన్నారు. పట్టణ ట్రస్మా ఆధ్వ ర్యంలో సీసీసీలోని ఎంఎం గార్డెన్‌లో శుక్రవారం టీచర్స్ డే నిర్వహించారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. గురువులు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, కుటుంబ బంధాలు, నైతిక విలువలు తెలియజేయా లన్నారు. అనంతరం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నిక లలో బరిలో నిలుస్తానని వెల్లడించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసపత్రా లు, జ్ఞాపికలు అందజేశారు. ట్రస్మా రాష్ట్ర ఉపాధ్య క్షుడు రాజేంద్రపాణి, జిల్లా అధ్యక్షుడు అజీజ్, పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి రాజ్‌కుమార్, సింగ రేణి సేవా అధ్యక్షురాలు రాధాకుమారి, నాయకులు రేగళ్ల ఉపేందర్, బత్తిని దేవన్న పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

చెన్నూర్‌రూరల్: అధిక వర్షాలకు గురైన పత్తిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కోట శివప్రసాద్ సూచించారు. మండలం లోని కిష్టంపేట, అక్కెపల్లి గ్రామాల్లో అధిక వర్షా లకు గురైన పత్తి పంటలను జిల్లా వ్యవసాయా ధికారి కల్పనతో కలిసి శుక్రవారం క్షేత్ర సందర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తిలో గులాబీరంగు, రసం పీల్చే పురుగులు, కాయకుళ్లు తెగులు వంటి సమస్యలు ప్రబలే అవ కాశం ఉందన్నారు. రైతులు సంబంధిత ఏవో, ఏఈవోలను సంప్రదించి మందులు పిచికారి చేయాలన్నారు. రైతులకు సలహాలు, సూచనలు అందజేశారు. ఏడీఏ ప్రసాద్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తిరుపతి, నాగరాజు, ఏవో మార్క్‌గ్లాడ్ స్టన్, ఏఈవోలు రాజు, రాజశేఖర్ ఉన్నారు.

నిందితుడిని ఉరి తీయాలి

బెల్లంపల్లిరూరల్(తాండూర్): కుమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఆదివాసీ మహి ళపై లైంగికదాడికి, హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు ముగ్దంను ఉరితీయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడందెబ్బ మంచిర్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐ అంజన్ కుమా ర్‌కు, తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్‌లకు శుక్ర వారం వినతిపత్రాలు అందజేశారు. అంతక ముం దు తహసీల్ కార్యాలయం ఎదుట నిరసన చేప ట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, నాయకు లు సమ్మయ్య, కన్నయ్య, వెంకటరాజం, అనంత రావు, బొజ్జిరావు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐఈఆర్పీ చర్య తీసుకోవాలి

దండేపల్లి: స్థానిక భవిత కేంద్రంలో విధులు నిర్వ హిస్తున్న ఐఈఆర్పీ వెంకటేశ్వర్‌రావుపై చర్య తీసు కోవాలని దండేపల్లికి చెందిన గుండ రవీందర్ డిమాండ్ చేశారు. ఎమ్మార్సీ కార్యాలయం వద్ద శుక్ర వారం నిరసన చేపట్టారు. వెంకటేశ్వర్‌రావు విధు లకు సక్రమంగా హాజరు కావడం లేదని, ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ఐఈఆర్పీ వెంకటేశ్వర్‌రావును సంప్రదించగా, జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహిస్తున్నానని చెప్పారు. ఎంఈవో రవీందర్‌ను వివరణ కోరగా, విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిస్తానని చెప్పారు.

చెన్నూర్ ఎమ్మెల్యే మార్నింగ్ వాక్



సుద్దాలలో ప్రజల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే

చెన్నూర్‌రూరల్: మండలంలోని సుద్దాల, తుర్కప ల్లి, కమ్మరిపల్లి గ్రామాల్లో శుక్రవారం చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ మార్నింగ్ వాక్ చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తి పనుల గురించి అధికారులతో మాట్లాడి పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల్లో బురద రోడ్ల వెం బడి వెళ్లారు. సుద్దాలలో తమ సమస్యలు ఎవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవిం చగా పరిష్కరిస్తామన్నారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

'గణేశ' ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న తాండూర్ ఎస్సై కిరణ్‌కుమార్



చెన్నూర్: మాట్లాడుతున్న జైపూర్ ఏసీపీ



నెన్నెల: మాట్లాడుతున్న తహసీల్దార్

నెన్నెల: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను శాంతియు తంగా జరుపుకోవాలని తహసీల్దార్ సబ్బ రమేశ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నాయకులు గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, మత పెద్దలు, రెవెన్యూ, పోలీసు, పంచాయతీ శాఖల ఆధ్వర్యంలో శుక్ర వారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలు, ఈద్ మిలాదున్‌నబి పండుగలను శాంతియుతంగా నిర్వహించుకొని ఐక్యత చాటుకోవాలన్నారు. పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఏమైన చిన్న సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రెవెన్యూ, పోలీసు, పంచాయతీ సిబ్బంది, నాయకు లు, యువకులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్(తాండూర్): పండులను శాం తియుతంగా జరుపుకోవాలని తాండూర్ ఎస్సై కిర ణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గణపతి మండపాల ఏర్పాటుకు పోలీసులకు సమాచారం అందించి ప్రత్యేక వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అంజన్ కుమార్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు,ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

వేమనపల్లి: నీల్వాయి పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మం డళ్ల నిర్వాహకులతో ఎస్సై శ్యాంపటేల్ సమావేశమ య్యారు. మండపాల వద్ద డీజేలు వాడొద్దన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో వారి పూర్తి సమాచారం తెలపాలన్నారు.

భీమారం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండళ్ల నిర్వాహకులతో ఎస్సై బి.రాములు శుక్రవారం శాం తికమిటీ సమావేశం నిర్వహించారు. విగ్రహాల వద్ద డీజేలు వాడొద్దన్నారు. మండళ్ల వద్ద పోలీసుల నిఘా ఉంటుందన్నారు.

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ తహ సీల్దార్ కార్యాలయంలో మండపాల నిర్వాహకుల తో తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్‌పాండే శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చూడాల న్నారు. మెరుగైన విద్యుత్ సరఫరా ఏర్పాటు చేసు కోవాలన్నారు. నాయబ్ తహసీల్దార్ హరిత, ఎస్సై గోపతి సురేశ్, ఎంపీవో శ్రీనివాసరెడ్డి, విద్యుత్ ఏఈ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జైపూర్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో ఎలాంటి అల ర్లు జరగకుండా చూడాలని శ్రీరాంపూర్ సీఐ మోహన్ తెలిపారు. జైపూర్ పోలీస్ స్టేషన్‌లో పీఎస్ కమిటీ సభ్యులతో శుక్రవారం నిర్వహించిన సమా వేశంలోఎస్సై శ్రీధర్‌తో కలిసి మాట్లాడారు. గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు వారివారి వివరాలతో ఆన్‌లైన్లో నమోదు చేసు కోవాలన్నారు.

భీమిని: పండుగను ప్రశాంత వాతవరణంలో జరు పుకోవాలని భీమిని, కన్నెపల్లి ఎస్సైలు విజయ్ కుమార్, గంగారాం పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ పరిధిలో మండప నిర్వాహకులతో సమా వేశం నిర్వహించారు. మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

చెన్నూర్: ప్రశాంత వాతావరణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని జైపూర్ ఏసీపీ వెంకటే శ్వర్ అన్నారు. స్థానిక సంతోషిమాత ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశం లో మాట్లాడారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనం తరం పట్టణంలోని గణేశ్ మండపాలు ఏర్పాటు చేసే కూడళ్లను సందర్శించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు. చెన్నూర్, కోటపల్లి సీఐలు రవీందర్, సుధాకర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బెల్లంపల్లి రాజాగౌడ్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొ న్నారు.

మండపాల వద్ద డీజేకు అనుమతి లేదు

మంచిర్యాలక్రైం: గణేశ్ మండపాల వద్ద డీజేకు అనుమతి లేదని డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఓ ప్రకటన లో తెలిపారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. గణేశ్ మండలి పూర్తి వివ రాలు పోలీస్ ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



మంచిర్యాలటౌన్: అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి

మంచిర్యాలటౌన్: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని అశోక్‌రోడ్డు 1 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం వివరించి, ఆహార ప్రద ర్శన, శుక్రవారం డ్రైడే, క్లీన్ అండ్ గ్రీన్ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం స్వప్న, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆయా లక్ష్మి, చిన్నారు లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

- జిల్లా కేంద్రంలోని ఏసీసీ 3 అంగన్‌వాడీ కేంద్రం లో పోషణ్ అభియాన్‌లో భాగంగా అంగన్‌వాడీ టీచర్ పద్మ పౌష్టికాహారంపై చిన్నారుల తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు.

బెల్లంపల్లిరూరల్(తాండూర్): తాండూర్ మండ లం మాదారం నంబర్-3 అంగన్ కేంద్రంలో చిన్నా రులకు, బాలింతలకు, తల్లులకు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. టీచర్ మీన, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

దండేపల్లి: మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషక పదార్థాలు లభించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని సూపర్‌వైజర్ కవిత సూచించారు. పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ప్రాథమిక పాఠ శాల హెచ్‌ఎం మంజుల, అంగన్‌వాడీ టీచర్లు చం ద్రకళ, లక్ష్మి, విమల, సునీత, నాగలక్ష్మి ఉన్నారు.

కాసిపేట: రేగులగూడ అంగన్‌వాడీ కేంద్రంలో పోష ణమాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు పోషణమాసంగా నిర్వహిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ఏఎన్‌ఎం సునీత, ఆశవర్కర్లు, గర్భిణులు, బాలింతలు, తల్లు లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉత్తమ రైతుకు సన్మానం

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యా లయం 10వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సేంద్రి య సాగులో రాణిస్తున్న హాజీపూర్‌కు చెందిన గోనె శ్యాంసుందర్‌రావు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతు పురస్కారం అందుకు న్నాడు. ఈ మేరకు శుక్రవారం శ్యాంసుందర్‌రావు నివాసంలో బీజేపీ నేతలు ఆయన్ను సన్మానించి అభినందనలు తెలిపారు. నాయకులు బొలిశెట్టి తిరుపతి, సత్యం, మల్లేశ్, సతీశ్, శ్రీనివాస్, గం గారెడ్డి, తిరుపతి, స్వామి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

లక్సెట్టిపేట: మండలంలోని వెంకట్రావుపేట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై శుక్రవారం అవగాహన కల్పిం చారు. వైద్యాధికారి సతీశ్, ఐసీటీసీ కౌన్సిల్ ఆంజనే యులు, సూపర్‌వైజర్ మారుత, నవ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తక పఠనంపై అవగాహన

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లోని గ్రామాల్లో శుక్రవారం రూం టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యం లో రీడింగ్ క్యాంపైన్ నిర్వహించారు. లిటరసి ఫెసి లేటర్ సుచరిత మాట్లాడుతూ సంచార గ్రంథాలయ వాహనం ద్వారా పుస్తక పఠనంపై ప్రజలకు అవ గాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రూం టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 వరకు గ్రామాల్లో సంచార గ్రం థాలయ వాహనం ద్వారా పుస్తకాలు ప్రదర్శించను న్నట్లు పేర్కొన్నారు. హెచ్‌ఎం కజ్జం రమేశ్, వెంక టస్వామి, జయకృష్ణ, సీఆర్పీ నారాయణ, ముడిమ డుగుల స్వామి, వెంకటేశ్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ శ్రీధర్ పాల్గొన్నారు.

గంగిపల్లిలో వైద్యశిబిరం

జైపూర్: మండలంలోని గంగిపల్లిలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎయిడ్స్ ద్వారా కలిగే అనర్థాలను దిశ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిల్ కుమార్‌రావు వివరించారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి మున్సిపాలిటీ 4 వార్డు గోల్ బంగ్లాబస్తీలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహిం చారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, కౌన్సిలర్ షేక్ ఆస్మాబేగం, కాంగ్రెస్ శ్రేణులు ఆసిఫ్, అబ్దుల్‌జాబి, సుజాత, లలిత పాల్గొన్నారు.

స్టెరిలైజేషన్ సెంటర్‌కు స్థల పరిశీలన

బెల్లంపల్లి: మున్సిపాలిటీలో శునకాల సంతతి నియంత్రణ కోసం ఎల్లెందు క్లబ్ ఆవరణలో స్టెరిలై జేషన్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని అధికారులు శుక్రవారం పరిశీలించారు. సింగరేణి కంపెనీకి చెం దిన ఓ క్వార్టర్‌ను పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, మున్సిపల్ రెవెన్యూ అధికారి ప్రవీణ్, శానిటే షన్ ఇన్‌స్పెక్టర్ వైకుంఠం తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

దండేపల్లి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుడు పాత రమేశ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి గా ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థు లు శుక్రవారం సన్మానించారు. పాఠశాల హెచ్‌ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళాశక్తి క్యాంటీన్‌కు భూమిపూజ

మందమర్రిరూరల్: ఎంపీడీవో కార్యాలయం స మీపంలో ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో శు క్రవారం మహిళాశక్తి క్యాంటీన్‌కు భూమిపూజ నిర్వ హించారు. ఎంపీడీవో రాజేశ్వర్, ఐకేపీ ఏపీవో లలి తకుమారి,సీసీలు, ఎంఎస్‌లు, ఓబీలు పాల్గొన్నారు.

'చలో ఉట్నూర్' విజయవంతం చేయండి

జన్నారం: ఈనెల 9న నిర్వహించే చలో ఉట్నూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి ఎల్లయ్య కోరారు. మండల కేంద్రంలో శుక్రవారం నాయకులతో కలిసి చలోఉట్నూర్ కరపత్రాలను ఆవిష్కరించారు. రాజమౌళి, నర్సయ్య పాల్గొన్నారు.

చిట్టి చేతులతో మట్టి వినాయకుల తయారీ



ముల్కల్ల ప్రభుత్వ పాఠశాల మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థులు



జన్నారం: మట్టి వినాయకులను తయారు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండ లం ముల్కల్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు తమ చిట్టి చేతులతో మట్టి వినాయకు లను తయారు చేశారు. శనివారం వినాయక చవితిని పురస్కరించుకుని పాఠశాలలో విద్యార్థుల తో మట్టి వినాయకుళ్లను తయారు చేయించారు. ఏకో ఫ్రెండ్లీలో భాగంగా మట్టి వినాయకులను అద్భుతంగా తయారు చేసిన విద్యార్థులకు ప్రోత్సా హక బహుమతులు అందజేశారు. ఇళ్లల్లో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. హెచ్‌ఎం బొమ్మ గణపతిరెడ్డి, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

దండేపల్లి: గుడిరేవు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తో శుక్రవారం మట్టి, గోధుమ, మైదా, బియ్యపు పిండిలతో గణపతులు తయారు చేయించారు. మట్టిగణపతుల విశిష్టత గురించి హెచ్‌ఎం బొలిశెట్టి బుచ్చన్న వారికి వివరించారు. ఉపాధ్యాయురాలు కల్పన పాల్గొన్నారు.

జన్నారం: కిష్టాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మట్టి వినాయకులను తయారీ చేశారు. పాఠశాలలో అంగవాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మట్టి వినాయకు లను తయారు చేసి పంపిణీ చేశారు. హెచ్‌ఎం సుధాకర్ నాయక్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఉన్నారు.

కాసిపేట: మండల కేంద్రంలోని ముత్యంపల్లి జెడ్పీ పాఠశాలలో శుక్రవారం లయన్స్‌క్లబ్ అఫ్ మం చిర్యాల సఖి ఆధ్వర్యంలో మట్టివినాయకుల తయారు చేసి ప్రదర్శన చేపట్టారు. విగ్రహాల తయారీలో ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పుష్పలత, సఖి ప్రెసిడెంట్ బండ శాంకరి, ఉపాధ్యాయులు కృష్ణ గోపాల్, మాధవిలత, తిరుపతి ఉన్నారు.

భీమారం: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠ శాల విద్యార్థులు మట్టివిగ్రహాలను తయారి చేసి ప్రదర్శించారు. హెచ్‌ఎం విక్రమ్ కుమార్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: ఆకెనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ గ ణపతులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం లింగయ్య, పీ ఈటీ రాజ్‌మహమ్మద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలి

కోటపల్లి: పారిశుధ్య పనులు పకడ్బందీగా చేపట్టాలని డీపీవో వెంకటేశ్వర్ అన్నారు. మండలంలోని కొల్లూర్, రాంపూర్, దేవులవాడ పంచాయతీలను శుక్ర వారం సందర్శించారు. ఈ సందర్భంగా పారిశుధ్య పనులను పరిశీలించారు. వారంలో రెండురోజులు డ్రై డే నిర్వహించాలని, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై అప్ర మత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల దృష్ట్యా అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం దేవులవాడ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఇన్‌చార్జి ఎంపీడీ వో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఉన్నారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

లక్సెట్టిపేట: మండలంలోని అంకతిపల్లి, శాంతాపూర్ గ్రామాల్లో ఐసీడీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిం చారు. వర్షాకాలం కావడంతో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. గర్భిణులు, చిన్నపిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు.